క్లుప్తంగా

ఉద్యోగులకు సన్మానం

యాదగిరిగుట్ట: యాదాద్రి శ్రీలక్ష్మీనరసింహ స్వామి వారి ఆలయం నుంచి వేములవాడ, కొమురవెల్లి, భద్రాచలం, బాసర ఆలయాలకు బదిలీపై వెళ్తున్న ఉద్యోగులను ఈ ఓ భాస్కర్‌రావు, అనువంశిక ధర్మకర్త బి.నర్సింహమూర్తిలు బుధవారం సన్మానించారు. ఉద్యోగులకు బదిలీలు తప్పవన్నారు. కార్యక్రమంలో ఆలయాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

జెడ్పీ హైస్కూల్ తనిఖీ

భువనగిరి రూరల్ : మండలంలోని బీఎన్ తిమ్మాపురం జిల్లా పరిషత్ హైస్కూల్‌ను బుధవారం ఎంపీడీఓ శ్రీనివాస్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల తరగతి గదులను పరిశీలించారు. విద్యార్థులతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట ప్రధానోపాధ్యాయులు రచ్చ మల్లికార్జున, స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాస్, పంచాయతీ సెక్రెటరీ యాదగిరి పాల్గొన్నారు.

యూటీఎఫ్ సభ్యత్వ నమోదు

మోత్కూర్ : టీఎస్ యూటీఎఫ్ మండల శాఖ ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని పలు పాఠశాలలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు మెతుకు సైదులు మాట్లాడుతూ ఉపాధ్యాయులకు రావాల్సిన పెండింగ్ డీఏలను వెంటనే విడుదల చేయాలన్నారు. ఖాళీగా ఉన్న గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల పోస్టులను ప్రమోషన్ల ద్వారా భర్తీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు వెంకటాచారి మండల శాఖ ప్రధాన కార్యదర్శి ఏ సత్తయ్య, దర్శనం వెంకన్న ముక్కంల లింగమల్లు డి.శ్రీనివాసులు పాల్గొన్నారు.

పోస్టర్ ఆవిష్కరణ

భువనగిరిటౌన్ : ఈ నెల 10న ఇందిరాపార్కు వద్ద నిర్వహించనున్న బీసీ జన సభ ఆధ్వర్యంలో నిర్వహించనున్న దీక్షకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను బుధవారం పట్టణంలో రహదారి బంగ్లాలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బీసీ జనసభ జిల్లా నాయకుడు పుట్ట వీరేశ్‌యాదవ్ బీసీ జనసభ జిల్లా నాయకులు పుట్ట విరేశ్ యాదవ్, కస్తూరి పాండు, గుండె బోయినా సురేష్ , ప్రవీణ్ ,ప్రత్యపురం మహేందర్, అశోక్ యాదవ్, చందు, శ్రీరాం శరత్ యాదవ్, శెట్టి శ్రీశైలం పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అప్పగింత

భువనగిరి క్రైమ్ : మండలంలోని వీరవెల్లి గ్రామానికి చెందిన యాట సాయితేజ చెందిన సెల్‌ఫోన్‌లు చోరీకి గురైంది. బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు భువనగిరి రూరల్ పోలీసులు సీఈఐఆర్ యాప్‌ను ఉపయోగించి సెల్‌ఫోన్‌ను గుర్తించి స్వాధీనం చేసుకున్నారు. బాధితుడికి బుధవారం సెల్‌ఫోన్‌ను రూరల్ ఎస్సై సంతోష్ కుమార్ అందజేశారు.

జాతీయ ఉపకార వేతనానికి విద్యార్థిని ఎంపిక

మోత్కూర్ : మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేసిన ఫరీన్‌కౌసర్ కేంద్ర మానవ వనరుల అభివృద్ధి మంత్రిత్వ శాఖ అందించే కేంద్ర ప్రభుత్వ ప్రతిభా ఉపకార వేత నానికి ఎంపికనట్లు కళాశాల ప్రిన్సిపల్ జి.ప్రభ జస్టిస్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపకార వేతనానికి ఎంపికైన విద్యార్థిని కళాశాల అధ్యాపక బృందం అభిరందిచారు.

డ్రగ్స్‌కు దూరంగా ఉండాలి

రామన్నపేట : డ్రగ్స్‌కు యువత దూరంగా ఉండాలని ఎస్ఐ పి.మల్లయ్య అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులకు బుధవారం మత్తు పదార్థాల వల్ల కలిగే దుష్పరిణామాలపై అవగాహన కల్పించారు. ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ బుంగ సంజీవ మాజీ వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, మేడబోయిన మమత, ఎల్.రాజు, బొడ్డుపల్లి వెంకటేశం, గంటిపాక శివకుమార్, వేముల నాగరాజు, గట్టు నరేష్, మేకల శివ పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలి

మోటకొండూర్: గీత కార్మికుల సమస్యల పరిష్కారానికి ఉద్యమించాలని కేజీకేఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బొలగాని జయరాములు గౌడ్ పిలుపునిచ్చారు. గీత కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఉద్యమించి అమరులైన వారిని స్మరిస్తూ బుధవారం మండల కేంద్రంలోని గౌడ సంఘం భవనంలో అమరుల యాది సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ యన మాట్లాడుతూ గీతకార్మికుల సమస్యలకై పో రాడిన బొమ్మగాని ధర్మ భిక్షం, భైరు మల్లయ్య, తోట్ల మల్సూరు, సుదగాని ఎట్టయ్యలకు నివాళులర్పించారు. అనంతరం సిగ అంజయ్య, పోతగాని నర్సయ్య, గడ్డం నర్సయ్య, గుండు పెంటయ్య, కల్లూరి సత్యనారాయణలను శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో బొడిగె భిక్షపతి, కోల కృష్ణ, తండ పాండురంగయ్య, గాజుల బాలరాజు, లోడె ఉప్పలయ్య, వంగాల స్వామి, కల్లూరి సత్యం, సీస సత్యనారాయణ పాల్గొన్నారు.

కళాకారులను ఆదరించాలి

భువనగిరిటౌన్ : గ్రామీణ కళాకారులను ఆదరించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు డిమాండ్ చేశారు. బుధవారం యాదాద్రి భువనగిరి జిల్లా గ్రామీణ కళాకారులు హైదరాబాద్‌లో జరుగుతున్న రాష్ట్రస్థాయి ప్రజా కళల పండుగ కార్యక్రమానికి తరలి వెళ్తున్న కళాకారుల ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో ప్రజానాట్య మండలి జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్క వెంకటేశం, ఏశాల అశోక్, రాలు హేమలత, కట్ల యాదగిరి, బుషపాక నరసింహ, సోమ నరసయ్య, చీరాల సుగుణమ్మ, మూల పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం

భువనగిరి : పట్టణ కేంద్రంలో హ్యాండ్లూమ్ టెరికాట్ క్లాత్, యారన్ మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం చేనేత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు సత్యం మాట్లాడుతూ మారుతున్న ప్రజల అభిరుచికి అనుగుణంగా చేనేత వస్త్రాలను రూపకల్పన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సభ్యులు శ్రీహరి లక్ష్మీనారాయణ,రేగొండరాజు,కొంగరి లక్ష్మీనారాయణ,సిరికొండ బాలరాజు, వైకుంఠం,పాండు, బచ్చు నరేందర్, కృష్ణ,రమేష్, దేవరాజు పాల్గొన్నారు.

చేనేతలను ఆదుకుంటాం : ప్రభుత్వ విప్

ఆలేరురూరల్ : చేనేత కార్మికులను అన్ని విధాల ఆదుకుంటామని ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా బుధవారం ఆలేరు పట్టణ కేంద్రంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. బతుకమ్మ చీరల బకాయిలకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం రూ.150 కోట్లు విడుదల చేసిందన్నారు. చేనేత వస్త్రాలపై జీఎస్‌టీని రద్దు చేయాలన్నారు. ప్రభుత్వ పథకాల్లో చేనేతలకు సబ్సిడీలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గట్టు రాజు, చింతకింది మల్లేషం, పాశికంటి శ్రీనివాస్, బింగి నర్సింహులు, మెరుగు శ్రీధర్, గిరిప్రసాద్, వేణుగోపాల్, సిద్దులు, విక్రమ్, చిక్క శ్రవణ్, నవీన్, నిర్మలు అనిత, బాలరాజు, శంకర్, జహంగీర్ పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట: పట్టణంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. పద్మశాలీ సంఘం, అఖిల భారత పద్మశాలీ అన్న సత్రం, శ్రీలక్ష్మీనరసింహస్వామి సిల్క్ చేనేత సహకార సంఘం ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య, మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధా, కౌన్సిలర్లు, పద్మశాలీ సంఘం నాయకులు పాల్గొన్నారు. చేనేత సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ తీసుకోవాలని కోరుతూ పద్మశాలీ సంఘం నా యకులు విప్ ఐలయ్యకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో చేనేత సహకార సంఘం అధ్యక్షుడు నార నరేందర్, కార్యదర్శి మెరుగు కిష్టయ్య, దీకొండ జోగయ్య, కార్యదర్శి రచ్చ శ్రీనివాస్, బడుగు మల్లేశం, ఎర్రగుంట వెంకటేష్, మెరుగు మధుసూదన్, సంఘం మేనేజర్ గంజి సూర్యనారాయణ, కైలాసం నరసింహ, గుజ్జ బలరాం, ఎక్కలదేవి నరహరి, ఎర్రగుంట శేఖర్, భోగ పురుషోత్తం, పులగం చక్రపాణి, సూర్యనారాయణ, గుజ్జ నిర్మల పాల్గొన్నారు.

మోత్కూర్ : మున్సిపల్ కేంద్రంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర కార్మిక సంఘం, మోత్కూర్ మండల కార్మిక సంఘం, చేనేత సహకార సంఘం, పట్టణం మండల పద్మశాలి కమిటీల ఆధ్వర్యంలో ఆచార్య కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి లక్ష్మీ నరసయ్య, వంగరి రాములు, పోచం



యాదగిరిగుట్ట : ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, చేనేత నాయకులు



భూదాన్‌పోచంపల్లి : ర్యాలీ లో పాల్గొన్న చేనేత కార్మికులు



భువనగిరి : కొండా లక్ష్మణ్ బాపూజీ చిత్రపటానికి నూలు దండలు వేస్తున్న నాయకులు



రామన్నపేట : కొండా లక్ష్మణ్ బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న చేనేత నాయకులు



భూదాన్‌పోచంపల్లి : చేనేత కార్మికులను సన్మానిస్తున్న గూడూరు నారాయణరెడ్డి

కన్నయ్య, కొక్కుల సత్యనారాయణ, నరసయ్య, పోచం భిక్షపతి, సోమయ్య, గుండు ప్రసాద్, నల్ల యాదగిరి, మంచ గోవర్ధన్, రవి, లక్ష్మణ్ ,అంబదాస్, నరహరి, సత్యనారాయణ పాల్గొన్నారు.

పాలడుగు గ్రామంలో..

మండలంలోని పాలడుగు గ్రామంలో బుధవారం జాతీయ చేనేత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు, సోమరాజు, జెల్ల సత్యనారాయణ , లక్ష్మణ్, సుదర్శన్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో బుధవారం జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో పద్మశాలీ సంఘం నాయకులు, చేనేత కార్మికులు ఎలగందుల మహేష్, గాడిపెల్లి ఉదయ్, గర్దాసు లింగయ్య, రచ్చ రమేష్, సుల్తాన్ పురుషోత్తం, రచ్చ భిక్షపతి, నరసింహ, దేవదాసు, వంగరి బుచ్చిరాములు పాల్గొన్నారు.

రామన్నపేట : మండల కేంద్రంతో పాటు వెల్లంకి, బోగారం గ్రామాల్లో బుధవారం జాతీయ చేనేత దినోత్సవాన్ని నిర్వహించారు. వెల్లంకిలో కేవీల్ బీటీ ఆధ్వర్యంలో పద్మశ్రీ పురస్కార గ్రహీత కూరెళ్ల విఠలాచార్యను సన్మానించారు. ఆయా కార్యక్రమాల్లో నాయకులు ఇడెం శ్రీనివాస్, సంగిశెట్టి సుదర్శన్, పున్న నారసింహ, అప్పం లక్ష్మీనర్సు, జెల్ల వెంకటేశం, వనం భిక్షపతి, పున్న రమేష్, వనం పురుషోత్తం, పున్న వెంకటేశం, రచ్చ యాదగిరి, తవుటం భిక్షపతి, వనం అంజయ్య, కొంగరి జానయ్య, అంకెం మురళీ , రాపోలు రమేష్, కోడి పాండు, జెల్ల దత్తాత్రేయ, రచ్చ ఆనంద్, గుర్రం వెంకటరమణ, బోగ రఘుపతి, రవ్వ అనసూయ, అయిటిపాముల పెద్దులు, దూలం నర్సింహ పాల్గొన్నారు.

ట్రినిటీ స్కూల్‌లో..

చౌటుప్పల్ : పట్టణంలోని ట్రినిటీ స్కూల్‌లో బుధవారం జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉపాధ్యాయులంతా చేనేత దుస్తులు ధరించి ఆకట్టుకున్నారు. చిన్నారులు మహాత్మాగాంధీ వేషధారణతో అలరించారు. ఈ కార్యక్రమంలో ట్రినిటీ విద్యాసంస్థల చైర్మన్ కెవీబీ.కృష్ణారావు, డైరెక్టర్ డాక్టర్ ఉజ్జిని మంజుల పాల్గొన్నారు.

చేనేత కార్మికురాలికి సన్మానం

గుండాల:జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని మండలంలోని సీతారామపురం గ్రామానికి చెందినచేనేత కార్మికురాలు పిట్ల ఉమారాణిని బుధవారం ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘం చైర్మన్ దుడుక ఉప్పలయ్య, సభ్యులు సత్యనారాయణ, ఉమా ఉన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో బుధవారం జాతీయ చేనేత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నేతన్న విగ్రహానికి పూలమాలలు వేశారు. పలువురు చేనేత కార్మికులను సన్మానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ చిట్టిపోలు విజయలక్ష్మీశ్రీనివాస్, టై అండ్ డై అసోసియేషన్ అధ్యక్షుడు భారత లవకుమార్, పద్మశాలీ మహాజన సంఘం అధ్యక్షుడు సీత శ్రీరాములు చేనేత నాయకులు అంకం మర ళి, సీత సత్యనారాయణ, భారత బాల్‌రత్నం, సూరెపల్లి రవీందర్, రాపోలు శ్రీనివాస్, అంకం పాండు, కర్నాటి అంజమ్మ, బోగ నర్సింహా, ఏలే శ్రీనివాస్, సంగెం చంద్రయ్య, గిరివాస్, గంజి అంజయ్య, నాగేశ్, ఇంజమూరి యాదగిరి, ఆంజనేయులు, కూరపాటి స్వామి, గుండు పాండు పాల్గొన్నారు.

చేనేత కార్మికుల సంక్షేమానికి కేంద్రం కృషి

చేనేత కార్మికుల సంక్షేమానికి కేంద్రం కృషి చేస్తుందని బీజేపీ రాష్ట్ర నాయకుడు గూడూరు నారాయణరెడ్డి అన్నారు. బుధవారం పట్టణకేంద్రంలో జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకుని పలువురు చేనేత కార్మికులను ఆయన సన్మానించారు. అనంతరం ఆచార్య కొండా లక్ష్మణ్‌బాపూజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం , కర్నాటి ధనుంజయ్య, అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, మండల, పట్టణ అధ్యక్షులు గుండ్ల రాజు, డబ్బీకార్ సాహేశ్, గంజి బసవలింగం, రంగారెడ్డి, నోముల గణేశ్, ఏలే శ్రీనివాస్, మేకల చొక్కారెడ్డి, సుశీల, చెరుకు వెంకటేశం, లింగయ్య, వనం వెంకటేశం, సత్యం, రుద్ర వెంకటేశం, సిద్దు పాల్గొన్నారు.

సరస్వతికి సన్మానం

కొండా లక్ష్మణ్‌బాపూజీ రాష్ట్ర అవార్డు అందుకున్న పోచంపల్లికి చెందిన భోగ సరస్వతిని బుధవారం భువనగిరిలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, కలెక్టర్ హనుమంతు కె. జెండగే శాలువాతో సన్మానించారు.

రాజాపేట : చేనేత కార్మికుల అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని బీజేపీ మహిళా మోర్చా రాష్ట్ర అధ్యక్షురాలు శిల్పారెడ్డి అన్నారు. జాతీయ చేనేత దినోత్సవం పురస్కరించుకుని బుధవారం మండలంలోని రఘునాథపురం గ్రామంలో చేనేత మహిళా కార్మికులను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో బీజేపీ మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు బుల్లెట్ మాధురి, వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్, బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ గౌడ్, దాచపల్లి రాజు, బూరెల శ్రీను, మహిళా నాయకులు కటుకం పావని, బూరెల శ్రీవేణి, బీమనపల్లి రమాదేవి, గుజ్జ కవిత, భోగ మాధురి, కటుకం కావ్య, కందుల సుజాత, గుజ్జ రేణుక, హరిత తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదులపై దాడులను అరికట్టాలి

చౌటుప్పల్ : న్యాయవాదులపై దాడులను అరికట్టాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు ఊడుగు శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. జనగామలో న్యాయవాదులపై జరిగిన దాడులను నిరసిస్తూ బుధవారం కోర్టు ఆవరణలో నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రతినిధులు రాపోలు వేణు, తాడూరి పరమేష్, జెల్ల రమేష్, మహిపాల్‌రెడ్డి, జక్కర్తి శేఖర్, అల్లి స్వామి, శ్రీశైలం, న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి, బాల్యం వెంకటాచలపతి, పిట్టల భిక్షమయ్య, తడక మోహన్, వాకిటి నర్సింహ రెడ్డి, బడుగు శ్రీకాంత్, ఎండి.ఖయ్యూంపాష తదితరులు పాల్గొన్నారు.

భువనగిరి క్రైమ్ : జనగామ జిల్లాలో న్యాయవాద దంపతులపై దాడికి పాల్పడిన పోలీసు సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఐలు జిల్లా అధ్యక్షుడు మామిడి వెంకట్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐలు జిల్లా ఉపాధ్యక్షుడు కుక్కుదువు సోమయ్య, తడక మోహన్, పాలృంచ జగతయ్య, సాయి, కార్యదర్శి బొల్లెపల్లి కుమార్, జీసస్ శ్రీనివాస్, చింతల రాజశేఖర్ రెడ్డి, కోశాధికారి బొడ్డు కిషన్, ఎండీ నేహాల్ పాల్గొన్నారు.

భువనగిరి వాసికి సేవా పురస్కారం



సేవా పురస్కారం అందుకుంటున్న వెంకటేశ్

భువనగిరిటౌన్ : అమ్మ, నాన్న, అన్నయ్య ఆశీస్సులతో ఎస్ఎల్‌పీ సంస్థ అందించే కళాకార్, సేవా రత్న పురస్కారాన్ని భువనగిరి పట్టణానికి చెందిన సామాజిక కార్యకర్త కొడారి వెంకటేష్ అందుకున్నారు. బుధవారం హైదరాబాద్‌లోని త్యాగరాయ గానసభలో ఏపూరి సోమన్న, ఎల్.వి. సేవా వేదిక చైర్మన్ ఎల్.వి కుమార్, హైకోర్టు అడ్వకేట్ రాపోలు ప్రభాకర్, బీసీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల్ శ్రీనివాస్, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ కార్పొరేషన్ చైర్మన్ బంద్రు శోభారాణి చేతులమీదుగా ఉత్తమ సామాజిక సేవా రత్న పురస్కారం అందుకున్నారు.

ఉచిత వైద్య శిబిరం

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో బుధవారం దివీస్ పరిశ్రమ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. విద్యార్థినులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ సరోజమ్మ, వైద్యులు జయంత్‌కుమార్, శశిధర్, సౌజన్య, మదన్‌మోహన్, సత్యనారాయణ, దివీస్ ప్రతినిధులు గోపి, ఎస్.సాయి కృష్ణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

‘గుట్ట’ అభివృద్ధికి కృషిచేస్తా : ప్రభుత్వ విప్

యాదగిరిగుట్ట: యాదగిరిగుట్ట మున్సిపాలిటీ అభివృద్ధికి కృషి చేస్తానని ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. మున్సిపాలిటీలోని అంగడీబజార్, నల్లాల బావి, గణేష్‌నగర్‌లో అమృత్ 2.0 పథకంలో భాగంగా రూ.38.60కోట్లతో నిర్మించనున్న ఓహెచ్ ఆర్ ట్యాంక్‌లకు, యాదగిరిపల్లి, గుండ్లపల్లి, గణేష్ నగర్‌లో రూ.56లక్షలతో శ్మశాన వాటికలలో అభివృద్ధి పనులు, 8వ వార్డులో అంగన్‌వాడీ సెంటర్ భవన నిర్మాణ పనులకు బుధవారం ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, యాదగిరిగుట్ట పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన నీటిని అందించేందుకు కృషి చేస్తున్నామన్నారు. రాబోయే రోజుల్లో యాదగిరి గుట్ట మున్సిపాలిటీకి మరిన్ని నిధులు తీసుకొచ్చి అన్నిరంగాల్లో అభివృద్ధి చేస్తానన్నారు. కార్యక్రమాల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ ఎరుకల సుధా, వైస్ చైర్మన్ మేడబోయిన కాటంరాజు, కమిషనర్ అజయ్‌కుమార్‌రెడ్డి,



యాదగిరిగుట్ట : వాటర్‌ట్యాంక్ నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

కౌన్సిలర్లు గౌళికార్ అరుణ, బూడిద సురేందర్, సీస విజయలక్ష్మి, గుండ్లపల్లి వాణి, బిట్టు కిషోర్, ముక్కెర్ల మల్లేష్‌యాదవ్, తాళ్ళపల్లి నాగరాజు, బబ్బూరి మౌనిక, కో ఆప్షన్ సభ్యులు పేరబోయిన పెంటయ్య, సయ్యద్‌బాబా పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలి



యాదగిరిగుట్ట : మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత

యాదగిరిగుట్ట: రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సత్తా చాటాలని మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత, డీసీసీబీ మాజీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డిలు అన్నారు. పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఆలేరు నియోజకవర్గ స్థాయి ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. 8 నెలల కాంగ్రెస్ పాలనలో ప్రజలంతా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. హామీలను అమలు చేయకుండా ప్రజలను మభ్యపెడుతున్నారని విమర్శించారు. వచ్చే గ్రామపంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు శ్రమించి, అధిక స్థానాలు గెలుచుకునేలా ముందుకెళ్లాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలన్నారు. ఈ సమావేశంలో మదర్‌డెయిరీ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి, రాష్ట్ర నాయకులు సూధగాని హరిశంకర్‌గౌడ్, ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, ఆయా మండలాల అధ్యక్షులు కర్రె వెంకటయ్య, సట్టు తిరుమలేష్, గంగుల శ్రీనివాస్, పి.నరేందర్ రెడ్డి, ఖలీల్, బీసు చందర్‌గౌడ్, నాయకులు పాపట్ల నరహరి, తోటకూరి అనురాధ, మల్లేష్‌గౌడ్, ఇమ్మడి రాంరెడ్డి, గడ్డమీది రవీందర్‌గౌడ్, , మొరిగాడి మల్లేషం, నాయకులు పేరబోయిన సత్యనారాయణ, కృష్ణంరాజు, వీరేశం పాల్గొన్నారు.

సంక్షిప్త సమాచారం

విరాళాల సేకరణ

భూదాన్‌పోచంపల్లి : కేరళలోని వయనాడ్ వరద బాధితుల కోసం పట్టణ కేంద్రంలో సీపీఎం ఆధ్వర్యంలో బుధవారం విరాళాలను సేకరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు కోట రాంచంద్రారెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు ప్రసాదం విష్ణు, మంచాల మధు, గూడురు కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పోలీసులపై చర్య తీసుకోవాలి

భువనగిరిటౌన్ : షాద్ నగర్ లో దళిత మహిళ పై థర్డ్ డిగ్రీ ప్రయోగించిన పోలీసులపై చర్యతీసుకోవాలని దళిత ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు బట్టు రామచంద్రయ్య , సీపీఎం పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యురాలు బట్టుపల్లి అనురాధ డిమాండ్ చేశారు. బుధవారం దళిత ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో వారు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు సురుపంగ శివలింగం, ఇటుకల దేవేందర్, దర్గాయి హరిప్రసాద్, బర్రె సుదర్శన్, అన్నంపట్ల కృష్ణ, కొల్లూరి హరీష్, సిర్పంగ సుభాష్ తదితరులు పాల్గొన్నారు.

రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా యాదిరెడ్డి

భువనగిరిటౌన్ : తెలంగాణ రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షుడిగా పైళ్ల యాదిరెడ్డి, సహాయ కార్యదర్శిగా కోమటిరెడ్డి చంద్రారెడ్డిలను నియమించినట్లు తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి సాగర్ బుధవారం ప్రకటించారు.

ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా పరుశురాములు

అడ్డగూడూరు : ఎమ్మార్పీఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మండల కేంద్రానికి చెందిన బాలెంల పరుశురాములును నియమిస్తూ బుధవారం ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు మేడి పాపన్న నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియామకానికి సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

టై, బెల్టులు అందజేత

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని మల్లారెడ్డిగూడెం ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గ్రామానికి చెందిన అన్నం మల్లేష్ బుధవారం , టై, బెల్టులు, నోటు బుక్స్, షూ అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కొండ పద్మ, శ్రీనివాస్, జింకల కిరణ్ పాల్గొన్నారు.

విద్యుదాఘాతంతో గొర్రెలు మృతి

యాదగిరిగుట్ట: విద్యుదాఘాతంతో రెండు గొర్రెలు మృతి చెందిన సంఘటన మండలంలోని మల్లాపురంలో జరిగింది. గ్రామానికి చెందిన కర్రె భిక్షపతికి చెందిన రెండు గొర్రెలను మేపుతుండగా సమీపంలోని విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి అక్కడికక్కడే మృతి చెందాయి.

మొక్కలు నాటి పర్యావరణాన్ని కాపాడుకుందాం

- కలెక్టర్ హనుమంతు కే.జెండగే

బొమ్మలరామారం : పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటుదాం ..పర్యావరణాన్ని కాపాడుకుదామని కలెక్టర్ హనుమంతు కే. జెండగే అన్నారు. మండలంలోని నాగినేనిపల్లి గ్రామంలో బుధవారం నిర్వహించిన స్వచ్ఛదనం –పచ్చదనం కార్యక్రమంలో ఆయన పాల్గొని మొక్కలు నాటారు. రోడ్లకు ఇరువైపుల చెత్త, ముళ్ల పొదలు లేకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని అధికారులకు సూచించారు. గ్రామంలోని పల్లె పకృతి వనం, నర్సరీ, ఓపెన్ జిమ్‌లను పరిశీలించారు. ప్రతి శుక్రవారం డ్రై డే పాటించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇళ్లలో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచితే దోమలు వృద్ధి చెందడకుండా ఉండి ఆరోగ్యంగా ఉండొచ్చన్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాసరావు, డిప్యూటీ తహసీల్దార్ చారి, నాయకులు రామిడి జంగారెడ్డి, పంచాయతీ కార్యదర్శి స్వప్న, జేఎల్ఎం కృష్ణ, సిబ్బంది శంకర్, ధన్‌రాజ్, సుమలత,ఆశ వర్కర్లు గౌతమి, మాధవి, వీబికే కవిత, కారోబార్ శ్రవంతి, బాబ్‌జీ, బాల్ రెడ్డి పాల్గొన్నారు.

పర్యావరణ రక్షణ ప్రతిఒక్కరి బాధ్యత

రాజాపేట : పర్యావరణ రక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని డీపీఓ సునంద అన్నారు. బుధవారం మండలంలోని రేణికుంట, నర్సాపురం గ్రామాల్లో స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో మొక్కలు నాటారు. పారిశుద్ధ్య పనులను పర్యవేక్షించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ నాగవేణి, ఎంపీఓ కిషన్, పంచాయతీ కాదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బొమ్మలరామారం : మొక్క నాటుతున్న కలెక్టర్ హనుమంతు కే. జెండగే

స్వచ్ఛదనం – పచ్చదనంలో భాగస్వాములు కావాలి

భువనగిరిటౌన్ : స్వచ్ఛదనం – పచ్చదనంలో ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు అన్నారు. బుధవారం పట్టణంలో పలు వార్డుల్లో నిర్వహించిన స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమంలో ఎమ్మెల్యే కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి కుమార్తె కుంభం కీర్తి రెడ్డి పాల్గొని మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రామాంజుల రెడ్డి, పలువురు కౌన్సిలర్లు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



రాజాపేట : ఇళ్ల పరిసరాలను పరిశీలించి సూచనలు చేస్తున్న డీపీఓ సునంద

భువనగిరి రూరల్ : ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమం మంగళవారం కొనసాగింది. ఆయా కార్యక్రమాల్లో ఎంపీడీఓ శ్రీనివాస్, ఎంపీఓ దినాకర్ పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో బుధవారం స్వచ్ఛదనం – పచ్చదనం కార్యక్రమం నిర్వహించారు. మండలంలోని వేములకొండలో ర్యాలీ నిర్వహించి పరిసరాల పరిశుభ్రతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఆస్పత్రి సిబ్బంది , పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో విఫలం

- బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్‌రెడ్డి

చౌటుప్పల్ : ప్రజలకు ఇచ్చిన హామీల అమలులో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్‌రెడ్డి అన్నారు. పట్టణ కేంద్రంలో బుధవారం నిర్వహించిన బీజేపీ మున్సిపల్ కమిటీ విస్తృతస్థాయి సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఆచరణకు సాధ్యంకాని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేస్తుందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు చేసిన మేలు ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. బెల్టు దుకాణాల్లో ఎక్కువగా కాంగ్రెస్ పార్టీకి చెందినవారివే ఉన్నాయన్నారు. పాలనను గాలికి వదిలేసి విదేశాల్లో తిరుగుతున్నారని విమర్శించారు. పదవులను కాపాడుకునేందుకు చూపుతున్న శ్రద్ధ అభివృద్ధి, సంక్షేమంపై పెట్టాలన్నారు. మున్సిపల్ కమిటీ అధ్యక్షుడు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర కమిటీ సభ్యుడు దోనూరి వీరారెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, అసెంబ్లీ కన్వీనర్ దూడల భిక్షం గౌడ్, చిరంజీవి, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ పోలోజు శ్రీధర్‌బాబు, మల్లేషం, ముత్యాల భూపాల్‌రెడ్డి, వెంకటేశం, భిక్షపతి వెంకటేశం, కృష్ణ పాల్గొన్నారు.



మాట్లాడుతున్న గంగిడి మనోహర్‌రెడ్డి

బిడ్డకు ముర్రు పాలు అమృతంతో సమానం

వలిగొండ : పుట్టిన బిడ్డకు ముర్రు పాలు అమృతంతో సమానమని శిశు సంక్షేమ అధికారి వెంకటరమణ అన్నారు. బుధవారం మండలంలోని టేకుల సోమారంలో తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణులకు, బాలింతలకు తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో రామన్నపేట సీడీపీఓ శైలజ, సూపర్‌వైజర్ ధనమ్మ, అంగన్‌వాడీ టీచర్ ప్రేమలత తదితరులు పాల్గొన్నారు.

చౌటుప్పల్ : ఆ పట్టణ కేంద్రంలోని శాంతినగర్‌కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ సూపర్‌వైజర్ టి.శోబారాణి అంగన్‌వాడీ టీచర్ యస్.సంధ్యారాణి, ఆర్పీ దోనూరి లావణ్య, ఫర్హత్ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం):మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో బుధవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మహిళా విభాగం మండల అధ్యక్షురాలు సోలిపురం అరుణ, శ్రీవాణి, ధనమ్మ, జానకి తదితరులు పాల్గొన్నారు.

గుండాల: మండలంలోని సీతారామపురం గ్రామంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ యాక్‌పాషా బేగం, పల్లెదావఖాన డాక్టర్ నవనీత, అంగన్‌వాడీ టీచర్‌లు శివాణి, నిర్మల, రేణుక పాల్గొన్నారు.

రామన్నపేట : మండలంలోని వెల్లంకి గ్రామంలో బుధవారం తల్లిపాల వారోత్సవాలను నిర్వహించారు. కార్యక్రమంలో సీహెచ్ఓ చంద్రకళ, సూపర్‌వైజర్ హేమలత, ఎఎన్ఎంలు రజిత, ప్రశాంతి, జ్యోతి, అలివేలు, జ్ఞానేశ్వరి, భాగ్యలక్ష్మి, ఉమలత, సుగుణ, సంతోష తదితరులు పాల్గొన్నారు.

తపాలా సేవలను సద్వినియోగం చేసుకోవాలి

చౌటుప్పల్ : తపాలా శాఖ సేవలను సద్వినియోగం చేసుకోవాలని నల్లగొండ డివిజన్ ఐపీఓ బాజీబాబు అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని పోస్టాఫీస్‌లో తపాలశాఖ అందిస్తున్న పథకాలపై ప్రజలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్‌పోస్ట్‌మాస్టర్ బి.రమేష్, ఉద్యోగులు ఎండి.మసూద్, కెవి.కిషన్‌రావు, బడుగు ప్రజాప్రతి, ఆర్.శ్రీనివాస్ పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండంలోని శారాజీపే గ్రామంలో ఆలేరు బ్రాంచ్ పోస్టాఫీస్ ఆధ్వర్యంలో తపాలా శాఖ అందిస్తున్న సేవలపై బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సబ్ పోస్ట్ మాస్టర్ భూపాల్‌రెడ్డి , నవీన్, కార్యదర్శి స్వప్న, బాలకృష్ణ, వెంకటేష్ పాల్గొన్నారు.

గుంతలు పూడ్చివేత



గుంతల్లో మొరం పోయిస్తున్న అధికారులు

సాక్షి ఎఫెక్ట్..

అడ్డగూడూరు : మండలంలోని పలు గ్రామాల్లో నెలకొన్న సమస్యలపై ఈ నెల 5న సాక్షి దినపత్రికలో పంచాయతీల్లో పడకేసిన పాలన అనే శీర్షికతో ప్రచురితమైన కథనానికి అధికారులు స్పందించారు. బుధవారం అడ్డగూడూరు –చౌల్లరామారం ప్రధాన రోడ్డుపై ఏర్పడిన గుంతల్లో మొరం పోయించి గుంతలు పూడ్చారు. సమస్య పరిష్కారానికి చొరవ చూపిన సాక్షికి స్థానికులు కృతజ్ఞతలు తెలిపారు.